సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి...
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
ఆదివారం 16 ఫిబ్రవరి 2025 పేజీలు 8

# విచారణ జరిపించండి

- రాంకో ఆధ్వర్యంలో అక్రమ మైనింగ్ ద్రవ్యకాలు రవాణా
- బ్లాస్టింగ్ వలన బలహీనపడుతున్న పరిసర కట్టడాలు
- భూకంపాలు వచ్చే ప్రమాదముందంటూ భయాందోళనలో ప్రజలు
- రాష్ట్రస్థాయి అధికారులతో విచారణ జరిపించాలని వేడుకోలు



2

## ఎన్టీటీపీఎస్‌లో..
# ఓ శివగామి




- బదిలీ వేటు పడ్డా.. మారని తీరు
- కమీషన్లకై ప్రైవేటు రీప్రెజెంటర్స్‌తో కుమ్మక్కు
- ఎంప్లాయిస్ అమయాకత్వమే ఆమె పెట్టుబడి
- మందుల కొరతను సృష్టించి, ఫార్మాసీకి తాళాలు

ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్

ప్రభుత్వాలు వస్తు ఉంటాయి... పోతూ ఉంటాయి. నేను మాత్రం లోకల్.. నన్ను ఎవరు ఏం చేయలేరని ఓ మహిళా ఉన్నతాధికారి శివగామి పాత్రను అవహానం చేసుకుంది.ఎన్టీటీపీఎస్ ఆసుపత్రిలో ఏం జరగాలన్న నా పర్మిషన్ ఉండాల్సిందే శాసనాలు రచిస్తోంది. ఆమె ఆగడాలతో కిందిస్థాయి సిబ్బంది పనులు చేయలేక నానా వెతలు పడుతున్నారు.. ఎవరైన నా మాట వినకపోతే ఉద్యోగం నుంచి తొలగిస్తానంటూ భయపెడుతూ, అందర్నీ తన రీమోట్ కంట్రోల్లో పెట్టుకుంటుంది. అసలు ఏవరు ఈ శివగామి అనే లోతుగా వెళ్తే.. గతంలో ఆమెకు రెండు సార్లు బదిలీ వేటుకు గురవ్వడానికి అక్కడున్నసిబ్బందే కారణం అని తెలియడంతో వారిపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోంది. ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టలేడనట్లుగా మళ్లీ దొంగచేతికే ఆసుపత్రి తాళాలు ఇచ్చేయడంతో.. శివగామి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. 2

# శభాష్ పోలీస్..
## మీ సేవలకు మా సెల్యూట్



- సమస్యల పరిష్కారంలో ఆయనకు ఆయనే సాటి
- విధి నిర్వహణలో ఎస్ఐ అర్జున్ అంకిత భావం, పట్టుదల అభినందనీయం
- సమయపాలన, సమయస్ఫూర్తితో అందరి మన్ననలు ఎస్ఐ అర్జున్ సొంతం

8లో..

# క్రమశిక్షణతోనే ప్రమాదాలకు అడ్డుకట్ట

- ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేద్దాం...
- శిరస్త్రాణం ధరించడం ఒక ఫ్యాషన్‌గా మారాలి...
- ప్రతీ ఒక్కరు బాధ్యతగల పౌరులుగా మెలగాలి.
- సృష్టిలో ప్రాణానికి మించిన విలువైన ఆస్తి లేదు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ



విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ : రహదారులపై జరిగే ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోకుండా రహదారుల భద్రత, రవాణా శాఖల సూచించిన నిర్దిష్ట

2లో



# క్రమశిక్షణతోనే ప్రమాదాలకు అడ్డుకట్ట



(మొదటిపేజీ తరువాయి)

ప్రమాణాలు పాటించటంతో పాటు ద్విచక్ర వాహన దారులు హెల్మెట్లను తప్పనిసరిగా ధరించి ఎన్టీఆర్ జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు భాగస్వాములు కావాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల ముగింపు కార్యక్రమం గాంధీనగర్‌లోని ఎన్జీజిఓ హోమ్ లో శనివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రహదారులపై వాహనాలతో ప్రయాణించే సందర్భంలో జరుగుతున్న ప్రమాదాల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలు కూడా తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్న విషయం ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. చాలామంది వాహనదారులు తనకేమి ప్రమాదం జరగదు... తాను రోడ్డుపై చాలా జాగ్రత్తగా ఉంటాను అనే భ్రమలో ఉంటారన్నారు. కానీ ప్రమాదాలు అనేవి ఎప్పుడైనా.. ఎవరికైనా జరగవచ్చు అనే స్పృహను కలిగి ఉండటం తప్పనిసరి అన్నారు. రహదారులపై వాహనదారుల భద్రతపై నిరంతరం అవగాహన ప్రచార కార్యక్రమాలు జిల్లా రవాణా, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో ప్రమాదాలు జరిగే ఎన్నో ప్రాంతాలను గుర్తించి ప్రమాద నివారణ కోసం రహదారుల మరమ్మత్తులు చేయడంతో పాటు ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో హెచ్చరిక బోర్డులను సైతం ఏర్పాటు చేశామన్నారు. అయినప్పటికీ కొంతమంది బాధ్యత లేని పౌరులు చేస్తున్న తప్పుల కారణంగా కొన్ని అవాంఛిత ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఒక ప్రమాదం జరిగితే ఆ ఒక్క వ్యక్తి కాకుండా అతనిపై ఆధారపడిన ఎన్నో జీవితాలు ప్రభావితం అవుతాయని పేర్కొన్నారు. గత నెల రోజులుగా జిల్లా వ్యాప్తంగా వివిధ కళాశాలల్లో నిర్వహించిన అవగాహన సదస్సులలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులు ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వినియోగ ఆవశ్యకతను గురించి ప్రచారం చేయాలన్నారు. ఇప్పటివరకు రవాణా, పోలీస్ శాఖల అధికారులు నిర్వహించిన అవగాహన సదస్సులతో 100% హెల్మెట్ ధారణ సాధించాలన్నారు. రవాణా, పోలీస్ శాఖల సంయుక్తంగా హెల్మెట్ ధరించని వారిపై. చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత నెల రోజులుగా జిల్లా రవాణా శాఖ హెల్మెట్ వినియోగం ఆవశ్యకతపై వివిధ రూపాల్లో చేసిన ప్రచార కార్యక్రమాలలో వివిధ ప్రభుత్వ శాఖలు, విద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు సంఖ్యలో పాల్గొని ద్విచక్ర వాహనదారులలో చైతన్యం పెరిగేందుకు కృషి చేసిన వివిధ శాఖల అధికారులకు, రోడ్డు భద్రతపై నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం వంటి అంశాలలో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు, సామాజిక మాధ్యమాలలో తమ వంతు బాధ్యతగా ప్రచారం నిర్వహించిన ప్రసార మాధ్యమాల ప్రతినిధులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఏపీ ఎన్జీజీవో ప్రధాన కార్యదర్శి ఎ.విద్యాసాగర్, జిల్లా రవాణాధికారి ఎ.మోహన్ మాట్లాడుతూ మన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని ఎన్నో కలలు కంటామన్నారు. అటువంటి కలలు సాకారం కావాలంటే ఆయా కుటుంబాలలో కుటుంబ పెద్ద బాధ్యతగా హెల్మెట్ ధరించి వాహనం నడిపినంత కాలం మీ కలలు సజీవంగా ఉంటా యన్నారు. కుటుంబ పెద్ద నిర్లక్ష్యం వహిస్తే కుటుంబం మొత్తం అట్టడుగు స్థాయికి జారిపోతుందనే విషయం గుర్తుపెట్టుకోవాలన్నారు. గత నెల రోజులుగా వాహనదా రులకు అవగాహన కల్పించిన అధికారులే రేపటి నుంచి హెల్మెట్ ధరించని వాహనదారులపై కఠిన చర్యలు తీసు కునేందుకు సమాయత్తం కావాలన్నారు. రవాణా శాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షులు ఎం. రాజుబాబు వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. సుహాసిని, వీఎంసీ జోనల్ కమిషనర్ ప్రభుదాసు, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ప్రసన్న కుమార్, రవాణా శాఖ అధికారి ఆర్. ప్రవీణ్ కుమార్, నెహ్రూ యువ కేంద్రం డివైఐ ఎస్. రాము, ఎన్సిసి సమన్వయకర్త రమేష్, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, విద్యార్థిని విద్యార్థులు, ద్విచక్ర వాహనాల అధీకృత పంపిణీదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విచారణ జరిపించండి

**రాంకో ఆధ్వర్యంలో అక్రమ మైనింగ్ త్రవ్వకాలు రవాణా**

**బ్లాస్టింగ్ వలన బలహీన పడుతున్న పరిసర కట్టడాలు**

**భూకంపాలు వచ్చే ప్రమాదముందంటూ భయాందోళనలో ప్రజలు**

**రాష్ట్రస్థాయి అధికారులతో విచారణ జరిపించాలని వేడుకోలు**




**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ :** రాంకో సిమెంట్స్ కంపెనీ వారు నిర్వహించే అక్రమ మైనింగ్ త్రవ్వకాలు రవాణాపై రాష్ట్రస్థాయి అధికారులతో విచారణ జరిపించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఈ ప్రాంతంలో ఉన్న సిమెంట్ కంపెనీలు భూగర్భంలో ఉన్న సున్నపురాయిని వెలికి తీసేందుకు జరిపే బ్లాస్టింగ్ వలన ఈ ప్రాంతంలోని కట్టడాలకు పగుళ్లు ఏర్పడి బలహీన పడుతున్నాయని ఈ ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అంతేకాక భూగర్భంలో ఉన్న అతి బలమైన సున్నపురాయిని, బయటి తీయడంతో లోపలి భాగం దృఢత్వాన్ని కోల్పోయి భూమి సర్దుబాటు చేసుకోవడం వలన భూకంపాలు వచ్చే ప్రమాదం కూడా ఉంటుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఎక్కువ లోత్తుగా మైనింగ్ త్రవ్వకాల వలన భవిష్యత్తులో భూమి అంతర్గత భాగంలో గట్టితనం కోల్పోయి భూకంపాలు ఏర్పడడంతో భారీ మొత్తంలో ఆర్థిక ప్రాణ నష్టాలు ఏర్పడే ప్రమాదాలు ఉన్నాయని జోస్యం చెబుతున్నారు. అంతేకాక ఈ అక్రమ మైనింగ్ త్రవ్వకాల వలన భూగర్భ జలాలు సైతం అట్టుడికిపోయి ఈ ప్రాంత ప్రజలకు నీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని ఇప్పటికే కొన్నిచోట్ల బోర్లు వేసేందుకు సుమారు 500 నుండి 1000 అడుగుల లోతులో బోర్లు వేయడం వలన ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారు. రాంకో ఫ్యాక్టరీ వారు నిర్వహించే అక్రమ మైనింగ్ త్రవ్వకాల వలన ఫ్యాక్టరీకి అతి సమీపంలో ఉన్న బూదవాడ, అగ్రహారం జయంతిపురం ధర్మవరపాడు తండా, చిల్లకల్లు జగ్గయ్యపేటలోని ధనం బోడు ప్రాంతాలు ప్రమాద బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఈ ప్రాంత ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. అంతేకాక సున్నపురాయిని ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి భారీ వాహనాల ద్వారా ప్రభుత్వ అనుమతులకు మించి(సుమారు 60 నుంచి 80 టన్నుల వరకు) ఎక్కువ బరువుతో రవాణా చేయడం వలన ఈ ప్రాంతంలో ఉన్న రహదారులు, కాలువలపై ఉన్న కల్వర్టులు ధ్వంసం కావడంతో ప్రభుత్వానికి భారీ స్థాయిలో నష్టం వాటిల్లుతుంది. ఇప్పటికే ఈ ఫ్యాక్టరీ వెదజల్లే విషవాయువుల వలన డాక్టర్లకే అంతుపట్టని వింత రోగాలు బారిన ప్రజలు పడుతున్నారని పరిశ్రమల వలన వాతావరణకాలుష్యం ఏర్పడి భయంకరమైన అంటు రోగాలు వ్యాప్తి చెందుతున్నాయని పంట పొలాలు సైతం కాలుష్యబారిన పడి దిగుబడులు తగ్గి రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతుందని అనుకుంటూన్నారు. ఈ విధంగా రాంకో ఫ్యాక్టరీ వలన భవిష్యత్తులో భారీగా నష్టం జరిగే అవకాశం ఉన్నందున ఈ ఫ్యాక్టరీ విస్తరణను నిలిపివేయాలని ఇప్పటికే పలువురు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినట్లు సమాచారం. కనుక రాష్ట్ర,జిల్లా స్థాయి ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు విచారణ జరిపించి ఈనెల 28న జరిగే ప్రజాభిప్రాయ సేకరణను నిలిపివేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# ఎన్టీటీపీఎస్‌లో.. ఓ శివగామి









**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** ఎన్టీటీపీఎస్‌లో సుమారు 6 నుంచి 7 వేల మంది వరకు పని చేస్తుంటారు. వారందరికీ ఆరోగ్య భద్రత కల్పించేందుకు ఆ రోజుల్లోనే ప్రత్యేకంగా ఆసుపత్రిని కూడా నిర్మించారు. వారికి వైద్య సేలందించేందుకు 35 మంది వరకు 24 గంటల పాటు సిబ్బందిని కూడా నియమించారు. పవర్ ప్లాంట్‌లో పని చేసే సమయంలో ఎవరైన గాయాల పాలైతే, పక్కనే ఉండే ఐపి బ్లాక్ ఆసుపత్రికి తీసుకెళ్తారు. అక్కడ పేషంట్ కు అన్ని రకాలుగా వైద్య సేవలు అందించి, అత్యవసరమైతే విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలిస్తారు. సీన్ కట్ చేస్తే వర్కర్స్ అమయాకత్వాన్ని అసరాగా తీసుకొని ఆసుపత్రిలో పని చేసే ఓ ఇన్ ఛార్జి మేడమ్ కొంతమందిని అడ్డం పెట్టుకొని కొన్ని అక్రమాలకు పాల్పడుతున్నట్లుగా సమాచారం. ఆమె కావాలనే కొంతమందిని అడ్డం పెట్టుకోని, మందుల కొరతను సృష్టించి వర్కర్లకు సరిపడ మందులను ఇవ్వడం లేదంటూ స్వయంగా వర్కర్లే వాపోతున్నారు. మూడేళ్ల క్రితమే శివగామి ఇన్ ఛార్జిగా ఉండే సమయంలో క్వర్టర్స్ లో నివాసముంటున్న ఓ వర్కర్ అస్వస్థతకు గురై ప్రాణపాయ స్థితిలో ఉండి, ఆసుపత్రికి ఫోన్ చేసి అంబులెన్స్ పంపిచమని కోరగా.. అంబులెన్సు పంపించకుండా తాత్సరం చేసింది. దీంతో ఆ వర్కర్ క్వర్టర్స్ లోనే తన తుదిశ్వాసను విడిచాడు. ఇందుకు ప్రధాన కారణం శివగామి నిర్లక్ష్యం, అలసత్వమే అని అంటూ అప్పట్లో పనిచేసే తోటి కార్మికులంతా నిరసనల బాట కూడా పట్టారు. దీంతో ఆమెను బదిలీ చేసిన సంగతి విధితమే. ఆ దెబ్బతో కార్మికులకు అత్యవసర వైద్యసేవలతో పాటు, సకాలంలో వైద్య సేవలందించడాన్ని వేగవంతం చేశారు. మళ్లీ తిరిగి శివగామి రాకతో వైద్య సేవల పట్ల సమన్వయ లోపం జరుగుతుందనే ఆరోపణలు వెల్లువిరుస్తున్నాయి.

### సినీయర్ వద్దు.. జూనియర్ ముద్దు

ఎన్టీటీపీఎస్ లో పని చేసే వర్కర్లు రోజులో 100 నుంచి 200 మంది వరకు వివిధ రకాల అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటారు. వీరిలో మెరుగైన వైద్య కోసం ప్రైవేటు ఆసుపత్రులను సంప్రదిస్తే, డబ్బు లేని వాళ్లు మాత్రం అందుబాటులో ఉండే ఫార్మాసీకి వెళ్లి మందులను తీసుకుంటారు. అక్కడ తీసుకున్న మందులు సరిగ్గా పనిచేయడం లేదమ్మా.. వేరే మందులు ఇవ్వమని కోరితే మేడమ్ దగ్గరికి వెళ్లి.. స్లిప్ రాయించుకురమ్మంటూ వాళ్లపై ఓ జూనియర్ మందులమ్మ దురుసుగా ప్రవర్తిస్తుందని కార్మికులు చెప్పుకోస్తున్నారు. వాస్తవానికి సీనియర్ ఫార్మసిస్ట్ గా పనిచేసే పద్మజా కొన్ని నెలల క్రితమే రిటైర్డయ్యారు. ఆమెస్థానంలో పర్మినెంట్ సీనియర్ ఎంప్లాయిను భర్తీ చేయాల్సివుండగా, కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్న ఓ జూనియర్ ఫార్మసిస్ట్ సౌజన్యను నిబంధనలకు విరుద్ధంగా కేటాయించారు. ఈ జూనియర్ ఫార్మసిస్టు శివగామి అండదండలు పుష్కళంగా ఉండటంతో మందులన్నీ పక్కదారి పట్టించి కొండపల్లి, ఇంబ్రహీంపట్నం పరిధిలో ఉన్న కొన్ని మెడికల్ షాపులకు అమ్మకాలు సాగిస్తున్నారనే సమాచారం జోరుగా సాగుతోంది.. ఆ ఒప్పందం మేరకు సీనియర్‌కు కేటాయించాల్సిన బాధ్యతను పక్కకు నెట్టేసి జూనియర్ కే శివగామి జై కొట్టింది. ఈ విధంగా కమీషన్ల కోసం కక్కుర్తి పడి కొంతమంది ప్రైవేట్ మెడికల్ రీప్రెజంటర్స్‌తో కుమ్మక్కై నాసిరకం మందులను ఫార్మసీకి సిఫార్సు చేస్తూ అక్రమార్జనలకు సైతం పాల్పడుతుందని సమాచారం.

### ఆమెకు సిబ్బందంటే.. ఒళ్లంతా మంటే!

శివగామి చేష్టలతో అక్కడ పని చేస్తున్న మిగతా వైద్య సిబ్బంది మానసికంగా ఎంతో కృంగిపోతున్నారు. దీంతో పవర్ ప్లాంట్ లో పని చేసే వర్కర్లకు పూర్తిస్థాయిలో చికిత్సను అందించలేకపోతునట్లు సమాచారం. శివగామి వేధింపులను తట్టుకోలేక కొంతమంది సిబ్బంది సెలవులు పెట్టేస్తున్నారు. క్యాజువాలిటీలో పని చేసే స్టాఫ్ నర్సులను, ఓపీ విభాగంలో ఉండే మిగతా సిబ్బంది సక్రమంగా విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ.. మీరు సరిగ్గా పని చేయడం లేదంటూ వారిపై ఘర్షణకు దిగుతున్న సందర్భాలు లేకపోలేదు. ఎందుకని ఆరా తీయగా గతంలో బదిలీపై వెళ్లినప్పుడు వారంతా సంతోషాన్ని వ్యక్తం చేశారని సమాచారం ఆమె చెవిన పడటంతో.. కొంతమంది సిబ్బందిపై అగ్రహావేశాలకు గురవుతుంటుంది. ఆమె ఎంత కోపగించుకున్న ఉద్యోగాన్ని విడిచిపెట్టలేక.. సర్ధుకుపోయి విధుల్లో భాగస్వామైపోతున్నారు.

### ఆ ఇంటి దొంగ ఎవరు?

అనేక ఆరోపణలతో బదిలీపై వెళ్లిన శివగామి మొదటి సారి గుణదల విద్యుత్ సౌధకు బదిలీ చేశారు. ఆ తర్వాత ఏకంగా నెల్లూరుకు పంపించారు. అయినప్పటికీ ఓ ఇంటిదొంగ సాయంతోనే ఎన్టీటీపీఎస్ లో అడుగు పెట్టిందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఎన్టీటీపీఎస్ లో ఐదుగురు డాక్టర్లుంటే వారిలో శివగామి సీనియర్. దాంతో ఆమెకు ఇన్ ఛార్జి బాధ్యతలను అప్పగించారు. వాస్తవానికి పైస్థాయి అధికారి ఎస్.ఈ నాగేశ్వరరావు ఆసుపత్రిలో జరుగుతున్న వ్యవహారాలను పూర్తిస్థాయిలో పర్యవేక్షించాల్సివుంది. ఆయన అలసత్వం, పర్యవేక్షణ లోపంతోనే శివగామి ఆడిందే ఆట.. పాడిందే పాట అనట్లు అక్కడ పరిస్థితి కొనసాగుతోంది. ఇప్పటికైన శివగామికి వెన్నుదన్నుగా ఉన్న ఆ ఇంటి దొంగ ఎవరో... ఈ విధంగా ఆమె ఎందుకు వ్యవహరిస్తుందో పూర్తిస్థాయిలో విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలంటూ పలువురు కోరుతున్నారు.

# న్యాయ విచారణలో డిజిటల్ ఎవిడెన్స్ పాత్ర కీలకం

## పోలీస్, లాయర్ వృత్తి ద్వారా సమాజానికి ఎంతో మేలు చేయొచ్చు

## రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత



**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరాలను నియంత్రించడంతోపాటు ఆన్ లైన్ మోసాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. విజయవాడ జీఆర్టీ హోటల్లో ప్రాసిక్యూషన్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో డిజిటల్ ఎవిడెన్స్ ప్రాముఖ్యత పై జరిగిన రాష్ట్రస్థాయి వర్క్ షాప్ కి హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎఫ్ఐఆర్ నమోదైన నాటి నుంచి లీగల్ వ్యవస్థ పోలీసులకు కేసు పురోభివృద్ధి లో సహకరించాలన్నారు. సమాజానికి ధైర్యమిచ్చే వారు పోలీసులైతే, ప్రజలకు ధైర్యం చెప్పి న్యాయం చేసేవారు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు అని అన్నారు. మారుతున్న కాలంలో న్యాయ విచారణలో డిజిటల్ ఎవిడెన్స్ పాత్ర చాలా కీలకంగా మారిందన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లు (పీపీ) అందరినీ ఒక చోట చేర్చి ఇలాంటి మంచి సదస్సు నిర్వహించడం చాలా సంతోషదాయకమని, వర్క్ షాఫ్ లో 50 శాతం కంటే ఎక్కువ మంది మహిళలు ఉండడం శుభ పరిణామమన్నారు. న్యాయవిచారణ ను వేగంగా పూర్తి చేసేందుకు ఇవాళ తొలి అడుగు పడిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిన్న, చిన్న విషయాలను కూడా నిశితంగా పరిశీలిస్తారన్నారు. నేరం జరిగిన తరువాత బెయిల్ రాకముందే శిక్షపడే స్థాయిలో పని చేయాలన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముందుకుసాగుదామని మంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. విజయవాడ నగర పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజ శేఖర్ బాబు మాట్లాడుతూ ఇంట్లో టివి, ఫ్రిజ్ ఉన్నట్టు, సిసి టీవీ కూడా ఉండాలన్నారు. డ్రోన్ సహాయం తో విజయవాడలో ట్రాఫిక్ జామ్ పై దృష్టి పెట్టామన్నారు. ట్రాఫిక్ కంట్రోల్ కు డిజిటల్ టెక్నాలజీ వాడుతున్నామన్నారు. ప్రజలకు ఏదైనా కష్టం వస్తే పోలీసులు గుర్తొస్తున్నారని, అంతవరకు సంతోషం గా ఉందన్నారు. ప్రజలకు అర్ధమయ్యే భాష లో ప్రాసిక్యూటర్లు కూడా మాట్లాడితే కేసు ఏంటి అనేది అర్ధం అవుతుందన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీసులు కలిసి పని చేస్తే తప్పకుండా ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. న్యాయ వ్యవస్థ కు పోలీసు ల సహకారం తప్పకుండా ఉంటుందన్నారు. డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ రామకోటేశ్వరరావు మాట్లాడుతూ కేసుల పరిష్కారంలో సాంకేతికత ఉపయోగపడుతుందన్నారు. మొదటి సారి పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో ఇలాంటి మంచి కార్యక్రమం జరుగుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. సాంకేతికత విషయంలో విజయవాడ పోలీసులు చాలా ముందు ఉన్నారన్నారు. ఈగల్ (ఎలైట్ యాంటీ-నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ ఫోర్స్ మెంట్) సంస్థ డైరెక్టర్ ఆకే రవికృష్ణ, ఐపీఎస్, మాట్లాడుతూ రాష్ట్రంలో గంజాయి, మాదకద్రవ్యాల కట్టడికి అందరం కలసి అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. నార్కొటిక్స్ కు సంబంధించి కేంద్ర, రాష్ట్ర విభాలన్నింతోపాటు పీపీల సహకారం ఎంతో అవసరం అన్నారు. అనంతర సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఉదయం వర్క్ షాపు సెషన్ లో డిజిటల్ ఎవిడెన్స్ పై ఏపీఎఫ్ఎస్ఎల్ అసిస్టెంట్ డైరెక్టర్ కె. లక్ష్మీ నరసింహ స్వామి అనేక విషయాలపై కూలంకుషంగా వివరించారు. సాంకేతికతలో పురోగతి, సైబర్ నేరాల దర్యాప్తుపై ప్రభావం అనే అంశంపై ఏపీ హైకోర్టు అద్వకేటు ఏ. మిథున్ కుమార్ వర్క్ షాపులో వివరించారు.

## స్వచ్ఛతలో చిత్తశుద్ధికి సత్కారం చేసిన కలెక్టర్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్వచ్ఛ మచిలీపట్నం ఛాంపియన్స్ గా ఎంపికైన గొడుగు పేటకు చెందిన సౌభాగ్యవతి, మల్కాపట్నంకు చెందిన నందిని, గొడుగు పేటకు చెందిన సౌభాగ్యవతి లను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అభినందించారు. స్వచ్ఛాంధ్ర, హరితాంధ్ర, ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా స్వచ్ఛతలో చిత్తశుద్ధికి నిర్వహిస్తున్న ఛాంపియన్లను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారుప్రతినెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం ఈ వారం ఇతివృత్తమైన సోర్స్ రిసోర్స్ లో వినూత్న కార్యక్రమాలను నిర్వహించారు. మచిలీపట్నం గొడుగుపేట కు చెందిన సౌభాగ్యవతి, రైల్వే స్టేషన్ సమీపంలోని మల్కాపట్నం కు చెందిన నందిని లను "స్వచ్ఛ మచిలీపట్నం ఛాంపియన్స్" అవార్డుతో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెత్త నుండి సంపద తయారీ ఇతివృత్తంగా గత 20 సంవత్సరాలుగా ఇంటిలోని చెత్తను కంపోస్ట్ ఎరువుగా మార్చి పండ్లు, కూరగాయ, పూల మొక్కలను పెంచుతూ పర్యావరణ పరిరక్షణకు సహకారం అందిస్తున్నారన్నారు. మన చెత్త- మన ఎరువు- మన మొక్క- మన బాధ్యత నినాదంతో ఇంటిలోని తడి చెత్తను మట్టితో కప్పి రెండు నుండి మూడు నెలలు అనంతరం కంపోస్ట్ ఎరువుగా మారిన ఆ మట్టిని మొక్కల పెంపకానికి వినియోగించడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. నగరపాలక సంస్థకు యెటువంటి చెత్తను ఇవ్వకుండా ఇంటిలో వాడిన చెత్తతో సంపద తయారీ కేంద్రంగా తమ ఇంటినే మరల్చుకొని ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ వీరిని ఆదర్శంగా తీసుకొని స్వచ్ఛాంధ్ర, హరితాంధ్ర, ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా పాటు పడాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో బందరు ఆర్డిఓ కే స్వాతి, మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజు, శానిటేషన్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## చీపురుపట్టిన ఆర్టీసీ ఎం ఎఫ్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా ఆర్టీసీ ఎంఎఫ్ దివ్య చీపురు చేతపట్టారు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారము స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునివ్వగా శనివారము అగ్నిమాపక కేంద్రంలో ఫైర్ అధికారి పి ఎస్ వి వి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ కార్యక్రమానికి అవనిగడ్డ ఆర్టీసీ ఎంఎఫ్ దివ్య పాల్గొని అగ్నిమాపక కేంద్ర పరిసరాలను చీపురు పట్టి శుభ్రం చేశారు ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు తరానికి మొక్కలు నాటడం ఎంతో అవసరం




**పెడన, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు మేర, కృష్ణ జిల్లా కలెక్టర్ సూచనలతో స్కిల్ హబ్, జూనియర్ కళాశాల విద్యార్థులతో సంయుక్తంగా కళాశాల ఆవరణ లో స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రామారావు తెలిపారు. ఈ మేరకు విద్యార్థిని విద్యార్థులచే కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమం లో భాగంగా గా తడి చెత్త పొడి చెత్త వేరు చేసే విధానాలు తో పాటు పరిసరాల పరిశుభ్రత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించి విద్యార్థులచే కళాశాల ను శుభ్రం చేయించడం తో పాటు కళాశాల ఆవరణ లో మొక్కను నాటడం జరిగింది. భవిష్యత్తు తరానికి మొక్కలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ బాబు వంగ, కళాశాల లెక్చరర్ గిరి తో పాటు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ప్రిన్సిపల్ డి ఉమారాణి అధ్యక్షతన జరిగిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి అధ్యాపకురాలు అన్నపురెడ్డి వీర కుమారి విద్యార్థులచేత స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తడి చెత్త పొడి చెత్త ఉపయోగించి సేంద్రియ ఎరువులను తయారు చేయు విధానము ఎరువుల యొక్క ఉపయోగము విద్యార్థులకుఅవగాహన కల్పించారు.

**ఉదయం 7 గంటల వరకే వాకర్స్‌కు అవకాశం**

క్రీడా మైదానాన్ని తెల్లవారుజామున నాలుగు గంటల నుండి 7 గంటల వరకు మాత్రమే సామాన్య ప్రజలు వినియోగించు కోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు డిగ్రీ కళాశాల క్రీడా మైదానాన్ని ఉదయం నాలుగుగంటల నుండి ఏడు గంటల వరకు మాత్రమే సామాన్య ప్రజానీకం నడక, వ్యాయామం చేసుకునేటందుకు అనుమతి ఉందన్నారు. ఏడు గంటల తర్వాత ఏ విధమైన కార్యక్రమాలకు అనుమతి లేదని విషయాన్ని గమనించి సహకరించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆర్ అంకారావు ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ పి బి సంధ్య శ్రీ ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రోగ్రాం అధికారి రవిబాబు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## సామ్‌సంగ్ నుంచి ఏఐ ఫీచర్లతో బెస్పోక్ ఏఐ రిఫ్రిజిరేటర్లు

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలోని అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, 330 లీటర్, 350 లీటర్ సామర్థ్య శ్రేణిలో దాని తాజా బెస్పోక్ ఏఐ రిఫ్రిజిరేటర్ సిరీస్‌ను విడుదల చేసింది. ఈ కొత్త శ్రేణి ఏఐ ఎనర్జీ మోడ్, ఏఐ హోమ్ కేర్, స్మార్ట్ ఫార్వర్డ్ వంటి అధునాతన ఏఐ ఆధారిత లక్షణాలను సొగసైన డిజైన్‌లు, బహుముఖ నిల్వ ఎంపికలతో అందిస్తుంది. కొత్త బెస్పోక్ ఏఐ రిఫ్రిజిరేటర్లు స్మార్ట్ ఎనర్జీ మేనేజ్‌మెంట్, మెరుగైన ఫ్రెష్‌నెస్ నిలుపుదల, యాక్టివ్ ఫ్రెష్ ఫిల్టర్‌ను అందిస్తాయి, ఇది 99.9 శాతం వరకు హానికరమైన బ్యాక్టీరియాను తొలగిస్తుంది. 20 సంవత్సరాల వారంటీతో, దాని మన్నికైన, శక్తి సమర్థవంతమైన డిజిటల్ ఇన్వర్టర్ కంప్రెసర్‌తో, ఈ సిరీస్ భారతదేశంలో ఆధునిక శీతలీకరణను పునర్నిర్వచించడానికి సిద్ధంగా ఉంది.

## అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన మంత్రి కొల్లు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా పీటర్స్ బేకరీ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నికి ఆహుతి అవడం పట్ల రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర విచారం వ్యక్తం చేశారు. జన సేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ బండి రామకృష్ణతో కలిసి భాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.ప్రమాద పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. గత 15 సంవత్సరాల నుండి బెకరీ నిర్వహిస్తూ,బీకరీ ఆదాయం పైనే ఆధారపడి జీవిస్తున్నమని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. రూ.15 లక్షల నష్టం చేకూరినట్లు బాధితులు పేర్కొనడంతో ప్రభుత్వం నుండి సహాయం అందించేందుకు కృషి చేస్తానని,అధైర్యపడవద్దని బాధితులకు మంత్రి కొల్లు రవీంద్ర భరోసా ఇచ్చారు.

## శ్రీమహాలక్ష్మి అమ్మవారికి సోమవారం బోనాలు



**కంచికచర్ల ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ మహాలక్ష్మీ అమ్మవారికి సోమవారం బోనాల కార్యక్రమం జరగనున్నట్లు అర్చకులు కాకాని సుమన్ తెలిపారు.శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ వార్షికోత్సవ బోనాలలో భాగంగా ఆదివారం నుండి విశేష పూజలు నిర్వహించబడతాయని తెలిపారు. ఆదివారం అమ్మవారి మూలవిరాట్‌కి పంచామృత ద్రవ్యాలతో అభిషేకం, సోమవారం ఉదయం వార్షిక బోనాలు సమర్పణ, మంగళవారం ఉదయం అమ్మవారికి మల్లెపూలలతో అలంకరణ, బుధవారం సాయంత్రం అమ్మవారికి ఉయ్యాల సేవ జరుగునున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతిరోజు అమ్మవారికి లలిత పారాయణం, కుంకుమార్చన పూజలు ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించటం జరుగుతుందని తెలియజేశారు. ప్రతి సంవత్సరము లాగే ఈ సంవత్సరం కూడా మాఘమాసంలో అమ్మవారికి బోనాల మహోత్సవం జరుగును అన్నారు. ఈ మహోత్సవంలో అమ్మవారు నాలుగు రోజులు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనం ఇస్తారన్నారు.సోమవారం జరిగే అమ్మవారి బోనాల కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారి కృప, కరుణ,కటాక్ష,వీక్షలకు పాత్రులు కావాలని అర్చకులు కోరారు.

## స్వామి వారికి పవళింపు సేవలు



**నందిగామ, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్:** పట్టణం లో వేంచేసి ఉన్న శ్రీ శుక శ్యామలంబ సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు ఘనంగా ముగిసాయి., ఆలయ ఈవో గంగాధర్ ఆలయ అనువంశిక ధర్మకర్త వాసిరెడ్డి మురళి రాఘవ కుమార్ పర్యవేక్షణలో ఆలయ స్థానాచార్యులు ముదిగొండ శశాంక్ మౌళి ఆరాధ్య, ఆలయ ఉప ప్రధాన అర్చకులు గండిభట్ల బాలకృష్ణ శాస్త్రి ఆధ్వర్యంలో శ్రీ శుక శ్యామలాంబ అమ్మవార్లకు విశేష పూజలు,కుంకుమార్చనలు స్వామివారి పవళింపు సేవలు ఘనంగా నిర్వహించారు.



## కొమ్మారెడ్డి విద్యార్థులకు కలెక్టర్ ప్రశంసా పత్రలు ప్రధానం

**బంటుమిల్లి మేజర్ న్యూస్ :** రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు గత నెల 21న కొమ్మారెడ్డి పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మచిలీపట్నం మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎండి.ఎల్ సిద్ధిక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై 8, 9,10 తరగతుల విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు శనివారం మచిలీపట్నంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డీకే.బాలాజీ సర్టిఫికెట్లను బహుమతులు ప్రధానం చేశారు. వ్యాసరచన పోటీలలో పదో తరగతి విద్యార్థి ఎ.హాని ప్రథమ స్థానం, ఎనిమిదో తరగతి విద్యార్థి వి.భావన ద్వితీయ స్థానం క్విజ్ పోటీలలో పదవ తరగతి విద్యార్థి టీ.లాస్య ప్రథమ స్థానం, 9వ తరగతి విద్యార్థి సి.హెచ్. లిఖిత ద్వితీయ స్థానం చిత్రలేఖ పోటీలలో ఎనిమిదో తరగతి విద్యార్థి ఎస్. గీతిక ప్రియా ప్రథమ స్థానం, పదవ తరగతి విద్యార్థి కె.మౌక్తిక ద్వితీయ స్థానం సాధించారు. ఈ విద్యార్థులను స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి స్కూల్ సెక్రెటరీ, కరస్పాండెంట్ కె.ఎస్.వి.జి. శోభ స్కూల్ హెచ్ఎం.ఎన్. శ్రీనివాసరావు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు.

## జాతీయ కాపు సంఘం రాష్ట్ర లీగల్ అధ్యక్షునిగా లంకి శెట్టి బాలాజీ నియామకం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జాతీయ కాపు సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షునిగా మచిలీపట్నంకు చెందిన ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీని అధ్యక్షునిగాను విజయవాడ బార్ అసోసియేషన్ చెందిన మరో సీనియర్ న్యాయవాది బత్తిన హరి రామ్‌ని రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నియమిస్తూ జాతీయ కాపు సంఘం వ్యవస్థాపకులు, అధ్యక్షులు కర్ణ మురళీకృష్ణ నాయుడు శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు కృష్ణా జిల్లా అధ్యక్షులు జి.నాగరాజు లంకిశెట్టిని యామక ఉత్తర్వులను శనివారం మచిలీపట్నంలో అందజేశారు. ఈ సందర్భంగా లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కాపు సామాజిక వర్గంలో పేద మధ్యతరగతి కుటుంబాల నిరుద్యోగ అభ్యున్నతి కోసం కృషి చేయడం జరుగుతుందని చట్ట ప్రకారం కాపు సామాజిక వర్గానికి రావాల్సిన రిజర్వేషన్ కోసం పోరాటం చేయడం జరుగుతుందని తెలియజేశారు.లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షునిగా నియమించినం దుకు జాతీయ అధ్యక్షులు మురళీకృష్ణకు లంకిశెట్టి ధన్యవాదాలు తెలియజేశారు.

## నూతన వధువరులని, ఆశీర్వదించిన బూరగడ్డ వేదవ్యాస్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శనివారం హనుమాన్ జంక్షన్‌లో నర్సప్ప చెరువు వారి అడపా రామదాసు కుమారుడు ఎంగేజ్మెంట్లో పాల్గొని, నూతన వధూవరులని మాజి డిప్యూటీ స్పీకర్ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అడపా లక్ష్మణ స్వామి,వాలిశెట్టి తిరుమలరావు, అడపా శ్రీనివాసరావు సాంబశి వరావు, నాయకులు పాల్గొన్నారు

## రైతు సేవ కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి తనిఖీ



**కంచికచర్ల ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్ :** పరిటాల గ్రామంలో రైతు సేవ కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి డి ఎం ఫ్ విజయ కుమారి ఆకస్మిక తనిఖి నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి రైతుకు విశిష్ట సంఖ్య నమోదు చేయటం తప్పనిసరి అని సూచించారు. నమోదు ప్రక్రియ ప్రతీ రైతు సేవా కేంద్రంలో జరుగుతుంది అని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డి మ్ ఫ్ విజయ కుమారి, నందిగామ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఐ కె శ్రీనివాస, మండల వ్యవసాయ ఆధికరి కె. విజయ్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు దుర్గ చంద్రశేఖర్, రఘు పాల్గొన్నారు.

# రేపు ఘనంగా లైఫ్ లైన్ డయాగ్నొస్టిక్స్ అండ్ స్పెషాలిటీ క్లినిక్స్ ప్రారంభోత్సవం

**అందుబాటు ధరలలో మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం**


**విజయవాడ వెళ్లే అవసరం లేకుండా అన్ని రకాల వ్యాధులకు చికిత్స**

**ఎల్లప్పుడు ప్రముఖ వైద్యుల పర్యవేక్షణ**

**రేపు ప్రారంభోత్సవం సందర్భంగా ఉచిత కన్సల్టెన్సీ**




**నందిగామ, మేజర్ న్యూస్ :**పట్టణంలోని చందర్లపాడు రోడ్డు లోని నేహ్రూనగర్ కెవిఆర్ కళాశాల ఎదురుగా సోమవారం నాడు లైఫ్ లైన్ డయాగ్నొస్టిక్ మరియు స్పెషాలిటీ క్లినిక్ ను గ్రాండ్ గా ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు మన్నె సత్యనారాయణ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి యన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నెట్టేం రఘురాం, జనసేన జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను, రాష్ట్ర విప్ మరియు నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య, జగ్గయ్యపేట



శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతాయ్య), తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గొట్టిపాటి వెంకట రామకృష్ణ ప్రసాద్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. అందుబాటు ధరలలో అందరికీ మెరుగైన వైద్య సేవ అందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నామన్నారు. నందిగామ పరిసర ప్రాంత ప్రజలు విజయవాడ వెళ్లే అవసరం లేకుండా అన్ని రకముల వైద్యము అందిస్తున్నట్లు తెలిపారు.స్పెషలిస్ట్ కన్సల్టేషన్ అవైలబుల్, ఈసీజీ, టూడిఏకో, టీఎంటి, స్పెషలైజేడ్ హార్మోన్స్, థైరాయిడ్ ప్రొఫైల్ గంటలోనే రిపోర్ట్ ఇవ్వబడును, క్యాన్సర్ మార్కర్స్ , కార్డియాక్ ఇన్ఫిలిటీ హార్మోన్మార్కాస్, ఇన్ఫినిటీ హార్మోన్స్ ,ఇన్ఫెక్టిలిటీ హార్మోన్స్ ప్రత్యేక వైద్యం నిర్వహించబడును.కీళ్లవాతము వైద్య నిపుణులు డాక్టర్ కొడాలి రమ్యశ్రీ ఎంబిబిఎస్ డిఎన్బి డిఆర్ఎన్బి రుమటాలజిస్ట్ కీళ్లవాతం కీళ్ల వాపులు, కండరాల వాపులు మొదలగు వ్యాధులకు ప్రత్యేక వైద్యురాలు ప్రతి మంగళవారము లైఫ్ లైన్ డయాగ్నొస్టిక్స్ అండ్ స్పెషాలిటీ క్లినిక్స్లు అందుబాటులో ఉంటారు. ప్రారంభోత్సవ సందర్భంగా సోమవారం ఉదయం 10 గంటల నుంచి ఐదు గంటల వరకు వారు ఉచితంగా ఉచిత సలహాలు ఇవ్వబడును. డాక్టర్ తాతినేని సందీప్ ఎండి పలమనాలజీ ఊపిరితిత్తుల వైద్య నిపుణులు ఒంటి మీద దద్దుర్లు ఎలర్జీ నిద్రలేమి తనము ఆయాసము ఉపసము మొదలగు వ్యాధులకు ప్రత్యేక వైద్యులు వారి యొక్క ప్రత్యేక వైద్య సలహాలను సోమవారము ఉదయము ఎనిమిది నుండి రెండు గంటల వరకు ఉచితంగా అందిస్తారు. డాక్టర్ కొల్లి వెంకట శివ కిరణ్ ఎంబిబిఎస్ ప్రెసిడెంట్ డాక్టర్ అవైలబుల్ అండ్ కాల్ 24 అవర్స్ ఎట్ లైఫ్ లైన్ డయాగ్నొస్టిక్స్ అండ్ స్పెషాలిటీ క్లినిక్స్ నందు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. నందిగామ పరిసర ప్రాంత ప్రజలు సోమవారం జరిగే ప్రారంభోత్సవం కార్యక్రమానికి పాల్గొని క్లినిక్ సేవలను వినియోగించుకోవాలని మన్నె వెంకట సత్యనారాయణ తెలిపారు.



మన్నె వెంకట సత్యనారాయణ

# ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కి ఓటు వేయాలి : గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శనివారం బందరు మండలం కానూరు పంచాయితీలో కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ అద్వర్యంలో కానూరు పంచాయితీలో ఉన్న పట్టభద్రుల ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం బలపరిచిన యం ఎల్ సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కి తమ మొదటి ప్రాధాన్యత ఓటు ని 1 అంకె మీద వేయాలని అభ్యర్ధించారు ఈ కార్యక్రమంలో పీతా రాము, బొమ్మిడి పెదఏడుకొండలు, గోపు నరేష్ కుమార్,బొలిశెట్టి నాని,గోపు వెంకటరమణ, ఈవన రామాంజనేయులు, వీర చిన్నా, ఈవన వెంకన్న, బొమ్మిడి కొండా, తదితరులు పాల్గొన్నారు.

# పన్నులు చెల్లించడం దేశ సేవే అవుతుంది

**ఇన్ కమ్ ట్యాక్స్ చీఫ్ కమిషనర్ వరీందర్ మెహతా**



**విజయవాడ మేజర్ న్యూస్ :** పన్ను ఏదైనా..అది దేశభక్తి తో, దేశానికేమైన చేయాలన్న సంకల్పంతో పన్నులు చెల్లించాలని ఇన్ కమ్ ట్యాక్స్ చీఫ్ కమిషనర్ వరీందర్ మెహతా సూచించారు. శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం లో జరిగిన అంతర్జాతీయ కస్టమ్స్ దినోత్సవ వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశం శక్తివంతంగా ఎదగాలంటే అందరూ పన్నులు చెల్లించాలని ఈ సందర్భంగా మెహతా విజ్ఞప్తి చేశారు. పన్నులు చెల్లించకపోవడం నేరం, దేశద్రోహమే కాకుండా, అది వారి ఆరోగ్యానికి హానికరంగా కూడా కావచ్చునన్నారు. దేశానికి ప్రధాన ఆదాయ వనరులు కస్టమ్స్, జి.ఎస్.టి, ఇన్ కమ్ ట్యాక్స్ లేనని పేర్కొంటూ..కస్టమ్స్ ఆదాయం దేశ ఆర్థిక సుస్థిరతకు, దేశఆర్థిక ప్రగతికి కీలకంగా మారిందన్నారు. గౌరవ అతిథి విజయవాడ రైల్వే డివిజనల్ మేనేజర్ నరేంద్ర ఎ. పాటిల్ మాట్లాడుతూ కస్టమ్స్ ఉద్యోగులు దేశ ఆర్థిక పరిపుష్టికి మూల స్తంభాలని, దేశ భవిష్యత్ కు దశ, దిశా నిర్దేశకులని కొనియాడారు. కస్టమ్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి మాట్లాడుతూ..విజయవాడ కస్టమ్స్ కమిషనరేట్ పరిధిలో ఈ ఆర్థిక ఏడాది జనవరి వరకు రూ.11,480 కోట్ల కస్టమ్స్ వసూళ్లు సాధించి, లక్ష్యానికి చేరువలో వున్నామని తెలిపారు. ఈ విజయం లో అధికారుల సామర్థ్యాన్ని, అవిశ్రాంత కృషిని కమిషనర్ అభినందించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 16.16 కోట్ల విలువైన 20.5 కిలోల బంగారం, 28.3 కోట్ల విలువైన 83 లక్షల సిగరెట్ స్టిక్ లు, 10 టన్నుల చైనీస్ వెల్లుల్లి, ఈ – సిగరెట్లు, 10 లక్షల విలువ గల డ్రోన్లు స్వాదీనం చేసుకున్నామని నరసింహారెడ్డి వెల్లడించారు. వీటిని రవాణా చేస్తున్న 19 మందిని అరెస్టు చేశామన్నారు. ఉద్యోగ విధులతో పాటు, తలసేమియా రోగుల చికిత్స కు రాష్ట్రంలో 52 చోట్ల రక్తదాన శిబిరాలు పెట్టి, 4059 యూనిట్ల రక్తాన్ని సేకరించామన్నారు. బెజవాడ వరదల్లో చిక్కుకున్న 200 మందిని రక్షించడమే కాకుండా, బాధితులకు 12 లక్షల విలువైన 1400 సహాయ సామాగ్రి కిట్లు పంపిణీ చేసామని తెలిపారు. ఈ సందర్భంగా ఎ.పి బాడీ డోనార్స్ అసోసియేషన్ వ్యవస్థాపకురాలు గూడూరు సీతామహాలక్ష్మి ని, తమ అవయాలను దానం చేస్తామని ప్రతిజ్ఞ చేసిన 36 కస్టమ్స్ ఉద్యోగులను అతిథుల చేతులమీదుగా కమిషనర్ ఘనంగా సత్కరించారు. ఐరన్ మ్యాన్, ట్రయాథ్లాన్, సైక్లింగ్, మారథాన్, స్విమ్మింగ్ లలో పాల్గొన్న స్ఫూర్తిదాయక వ్యక్తులను హెల్త్ హీరోలుగా సన్మానించారు. టాప్ ట్యాక్స్ పేయర్స్ ను, ఉత్తమ ఉద్యోగులను జ్ఞాపికలతో సత్కరించి, ప్రశంసాపత్రాలు అందచేసారు. విశిష్ట సేవలందించిన విశ్రాంత ఉద్యోగులను శాలువాతో గౌరవించారు. క్రీడలలో విజేతలైన ఉద్యోగులు, వారి పిల్లలకు బహుమతులు పంపిణీ చేసారు. కేంద్రీయ విద్యాలయ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో కస్టమ్స్ అదనపు కమిషనర్లు కాకరాల ప్రశాంత్ కుమార్, ఎ. సి అబ్దుల్ అజీమ్, వేణుగోపాల్, భాస్కర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

రాజకీయాలు మానేద్దాం..

# పారిశ్రామిక రంగ అభివృద్ధి కోసం ఆలోచిద్దాం



ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

ఎపి ఎమ్.ఎస్.ఎమ్.ఈ ఇండస్ట్రీయస్ అసోసియేషన్ ఫెసిలిటేట్ సెంటర్ సందర్శన

ఉదయం రిజిస్ట్రేషన్ సెంటర్ ను ప్రారంభించిన ఎంపీ కేశినేని శివనాథ్

ఆటోమొబైల్ ఇండస్ట్రీను అభివృద్ధి చేయటమే లక్ష్యమన్న ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఒకప్పుడు హైదరాబాద్‌కి ధీటుగా పారిశ్రామికంగా అన్ని రంగాల్లో ముందున్న విజయవాడకి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తాను. ఆటోమొబైల్ రంగంతో పాటు ఇతర రంగాల అభివృద్ధి కావాల్సిన సలహాలు సూచనలు అందించాలి. రాజకీయాలు మానేద్దాం...విజయవాడ అభివృద్ధి గురించి ఆలోచిద్దామంటూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ఆటోమొబైల్ ఇండస్ట్రీ పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమైన ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్త సాధన కోసం విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం ఆటోనగర్ లోని ఆంధ్రప్రదేశ్ ఎమ్.ఎస్.ఎమ్.ఈ ఇండస్ట్రీయస్ అసోసియేషన్ ఫెసిలిటేట్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సెంటర్లో ఉచితంగా ఏర్పాటు చేసిన ఉదయం రిజిస్ట్రేషన్ సెంటర్‌ను ఎంపీ కేశినేని శివనాథ్ ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ఎమ్.ఎస్.ఎమ్.ఈ ఇండస్ట్రీయస్ అసోసియేషన్, విజయవాడ ఇండస్ట్రీయల్ మ్యానుఫ్యాక్చరింగ్స్ అసోసియేషన్, జె.ఆర్.డి ఐలా సర్వీస్ సోసైటీ సభ్యులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో మహిళ పారిశ్రామిక వేత్తలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆటోమొబైల్ రంగంలో పెరిగిన టెక్నాలజీని అందిపుచ్చుకోవటానికి, ఆటో మొబైల్ రంగానికి పునర్వైభవం తీసుకురావటానికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలనే అంశం పై పారిశ్రామిక వేత్తలతో మాట్లాడారు. వారి నుంచి సలహాలు సూచనలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎపి ఎమ్.ఎస్.ఎమ్.ఈ ఇండస్ట్రీస్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ డి.రామకృష్ణ ఆటోమొబైల్ ఇండస్ట్రీ అభివృద్ధి కోసం తను తయారు చేసిన నివేదిక ఎంపీ కేశినేని శివనాథ్‌కు అందజేశారు. అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఒకప్పుడు హైదరాబాద్ కి ధీటుగా విజయవాడ ఆటోమొబైల్ ఇండస్ట్రీ వుండేది..ఆ పూర్వవైభవాన్ని తిరిగి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గత ఐదేళ్లలో ఒక ఇండస్ట్రీ కూడా రాష్ట్రానికి రాలేదు. అంతే కాదు కేంద్రప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు అందించే పథకాలు, సబ్సిడీల గురించి ప్రజలకు అవగాహన కల్పించక పోవటం వల్ల ఎక్కువగా ఎవరు ఉపయోగించు లేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల్లో అవగాహన లేకపోవటం వల్ల ఎమ్.ఎస్.ఎమ్.ఈ ల స్థాపనలో రాష్ట్రం చాలా వెనకబడిందని.... ఎమ.ఎస్.ఎమ్.ఈలు నెలకోల్పటంలో తమిళనాడు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు ముందు వున్నట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేయటం కోసం, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించటం కోసం చాలా పథకాలు అమలు చేయటంతోపాటు, నిధులు కేటాయించిందన్నారు. ఒకే విధమైన పనిచేయాలనుకునే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, ఆటో మొబైల్ అసోసియేషన్స్ ఒక క్లస్టర్ గా ఏర్పడితే...కేంద్ర ప్రభుత్వం మొత్తం 90 శాతం సబ్సిడీ అందజేస్తుందన్నారు. 75 శాతం కేంద్ర ప్రభుత్వం, 15 శాతం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని మిగిలిన పది శాతం మాత్రమే ఇండస్ట్రీ పెట్టాలనుకునే వాళ్లు పెట్టుకోగలిగితే చాలన్నారు.ఇలాంటి పథకాలు వినియోగించుకోని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు అభివృద్ధి చెందటానికి ముందడుగు వేయాలన్నారు. అలాగే పారిశ్రామిక వేత్తలందరూ బిఎస్6 వాహనాల టెక్నాలజీకి అనుగుణంగా నైపుణ్యం పెంపొందించుకునేందుకు ఎలాంటి సిల్క్ డెవలప్ మెంట్ సెంటర్ ఆలోచించుకుని చెప్పాలన్నారు. అలాగే రాబోయే కాలంలో నెలకొల్పబోయే ఇండస్ట్రీలకు అనుగుణంగా యూనివర్శిటీల్లో ఎలాంటి కోర్సుల్లో ప్రవేశ పెట్టాలనే అంశం పై కూడా ఆలోచించాలని సూచించారు. రాబోయే ఇండస్ట్రీ లకు అవసరమైన కోర్సులు విద్యాసంస్థలు అందించే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ అంశాలతోపాటు ఇండస్ట్రీలను నెలకొల్పటానికి కావాల్సిన స్థలం, అవసరమైన ఇన్ ఫ్రా గురించి పూర్తి సమాచారంతో ఒక డాక్యుమెంట్ రెడీ చేస్తే అందరం కలిసి చర్చించుకుని కావాల్సిన వాటిని సీఎం చంద్రబాబు తో మాట్లాడి తెచ్చుకుందామన్నారు. అదే విధంగా అధికారంలో వచ్చిన నాటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలవరం, అమరావతి రాజధాని నిర్మాణం తో విజయవాడ నగరాభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. పారిశ్రామికంగా పరిశ్రమలు నెలకొల్పేందుకు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తానని చెప్పినట్లు పేర్కొన్నారు. ఇటీవల సీఎం చంద్రబాబుకి ఇండస్ట్రీల ఏర్పాటు కి స్థలం సరిపోవటం లేదు విజయవాడను గ్రేటర్ విజయవాడ గా మార్చాలని అడిగితే, త్వరలో గ్రేటర్ అమరావతి రాబోతున్నట్లు, అందులో విజయవాడ కార్పొరేషన్, అమరావతి కొర్పొరేషన్ వుండనున్నట్లు చెప్పారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమైన ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్త లక్ష్య సాధన కోసం తాను విజయవాడ పార్లమెంట్ నియోజవర్గ పరిధిలో ఫైలెట్ ప్రాజెక్ట్ గా 32 గ్రామాలు దత్తత తీసుకున్నట్లు ప్రకటించారు. ఈ గ్రామాలకు చెందిన 32 మంది వ్యక్తులను హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి లో ఉపాధి అవకాశాలపై వారం రోజుల శిక్షణ కార్యక్రమానికి పంపించటం జరిగిందన్నారు. వీరిని కలవటానికి ఆదివారం (రేపు) హైదరాబాద్ వెళుతున్నట్లు తెలిపారు. శిక్షణ ఇప్పించిన వారందరితో వారి గ్రామాల్లో ఆసక్తి కలిగిన వారికి శిక్షణ ఇప్పించనున్నట్లు తెలిపారు. తన పార్లమెంట్ నియోజకవర్గంలోని 295 గ్రామాలను అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించారు. అంతకు ముందు ఎ.పి.ఎమ్.ఎస్.ఎమ్.ఈ ఇండస్ట్రీస్ అసోసియేషన్ గౌరవ ప్రెసిండెంట్ బాయన వెంకట రావు మాట్లాడుతూ ఇప్పటి వరకు తమని కార్యాలయాలకు పిలిపించుకుని మాట్లాడే ప్రజాప్రతినిధులను చూశాను కానీ, తమ దగ్గరకి వచ్చి ఆటోమొబైల్ రంగం అభివృద్ధి కోసం సలహాలు, సూచనలు అడిగిన ఎంపీ కేశినేని శివనాథ్ ఒక్కరే అంటూ కొనియాడారు. ఎంపీ కేశినేని శివనాథ్ కు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి ఆటోనగర్ కి పున్వరైభవం తీసుకువచ్చే కార్యక్రమంలో భాగంగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.పి.ఎమ్.ఎస్.ఎమ్.ఈ ఇండస్ట్రీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దోనేపూడి దుర్గాప్రసాద్, జనరల్ సెక్రటరీ ఎమ్.ఎస్.రామచంద్రరావు, విజయవాడ ఇండస్ట్రీస్ అసోసియేషన్ సెక్రటరీ టి.వి.నాగేశ్వరరావు, జె.ఆర్.డి టాటా ఐలా సర్వీస్ సోసైటీ చైర్మన్ టి.వినోద్ బాబు, ఎపిఐఐసి ఐలా మాజీ చైర్మన్ సుంకర దుర్గా ప్రసాద్, విజయవాడ ఆటో క్లస్టర్ డెవలప్ మెంట్ కంపెనీ లిమిటెడ్ ఎమ్.డి అండ్ చైర్మన్ ఎ.శివ నాగేశ్వరరావులతోపాటు అసోసియేషన్ సభ్యులు, పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.



## పట్టభద్రులంతా ఆలపాటికి పట్టం కట్టాలి

జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ గద్దె అనురాధ

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణా – గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్డీఎ కూటమి అభ్యర్థిగా బరిలో నిలిచిన మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు వారి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి పట్టభద్రులంతా ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను గెలిపించాలని జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ గద్దె అనురాధ కోరారు. శనివారం ఉదయం మొగల్రాజపురంలోని మోడరన్ అకాడమీలోని ఉపాధ్యాయులను గద్దె అనురాధ కలిసి కూటమి అభ్యర్థి రాజేంద్రప్రసాద్ తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గద్దె అనురాధ మాట్లాడుతూ విద్యావంతులంతా ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోడరన్ అకాడమీ ప్రిన్సిపల్ సుంకర పాపారావు, పేరేపి ఈశ్వర్, పెనుగొండ శ్రీనివాస్, మల్లెల రామకృష్ణ, కోటా శివ లక్ష్మి, కర్రీ రాజేష్, కలపాల విక్రమ్ తదితరులు ఉన్నారు.

## పట్టబద్రుల సమస్యలు తెలిసినవాడు ఆలపాటి

ఆలపాటి విజయం నల్లేరు పై నడకే

జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ గద్దె అనురాధ



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మంత్రిగా, తెనాలి శాసనసభ్యుడిగా గతంలో పనిచేశారని, పట్టభద్రుల సమస్యలపై ఆయనకు ఎంతో అవగాహన ఉందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, బీజేపీ పెద్దలు బలపరిచిన ఆలపాటిని గెలిపించి శాసనమండలికి పంపిస్తే అక్కడ పట్టభద్రుల వాణి వినిపిస్తారన్నారు. ఆలపాటి రాజా విజయం నల్లేరుపై నడక అని కానీ అత్యధిక మెజార్టీ అందించి కూటమి ప్రభుత్వ మంచి పాలనకు గుర్తింపు ఇవ్వాలన్నారు. శనివారం మధ్యాహ్నం పడమటలోని కోనేరు బసవయ్య చౌదరి జిల్లా పరిషత్ పాఠశాలలో వివిధ పాఠశాలలోని అధ్యాపకులను గద్దె అనురాధ కలిసి వారితో సమావేశం నిర్వహించి ఆలపాటి రాజాను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ పార్టీ నియమాలు, సిద్ధాంతాలకు కట్టుబడిన వ్యక్తి ఆలపాటి రాజా అని, తన సీటును జనసేనకు ఇవ్వడంతో పవన్ కళ్యాణ్ కూడా ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు రాజన్న తెస్తున్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లను ఒప్పిచ్చి పట్టబదుల సమస్యలు తీర్చగలిగిన శక్తి, సామర్థ్యం ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ఉందన్నారు. రాజేంద్ర ప్రసాద్ ను గెలిపిస్తే శాసనమండలిలో ఉపాధ్యాయుల సమస్యలపై గట్టిగా పోరాడుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేవినేని అపర్ణ, కోనేరు రాజేష్, పేరేపి ఈశ్వర్, కలగర మాలతీ, పాలడుగు దుర్గాప్రసాద్, చాలసాని వాసు, వి. సుగుణ, జె. సురేష్, పాఠశాల ప్రిన్సిపాల్, పలువురు అధ్యాపకులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజాను గెలిపించాలి

**విజయవాడ మేజర్ న్యూస్ :** సమాజానికి ప్రతిభావంతులైన పట్టుభద్రలను అందించే మేధా సంపత్తి కలిగిన ఉపాధ్యాయులు, లెక్చర్స్ ఈ నెల 27న జరిగే గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోరాటాల కోసం కాకుండా, సమస్యల పరిష్కారం కోసం ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్డీయే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ కోరారు. కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) శనివారం కె.బి.ఎన్ కాలేజీ లో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు.అనంతరం తొలి ప్రాధాన్యత ఓటు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి వేసి గెలిపించాలంటూ ఉపాధ్యాయులకి ఎన్నికల ప్రచార కరపత్రాలు పంపిణీ చేశారు. అలాగే కె.బి.ఎన్. కాలేజీ క్యాంటీన్ లో ఉపాద్యాయులతో కలిసి ఎంపి కేశినేని శివనాథ్ టీ తాగారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు.గత ప్రభుత్వ దుర్మార్గాన్ని ధైర్యంగా ఎదిరించి రోడ్లపైకి వచ్చి ప్రజల్లో చైతన్యం నింపింది ఉపాద్యాయులే అన్నారు. మధ్యతరగతి పిల్లలకు విద్యనందించే విద్యా సంస్థలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. యువత భవిష్యత్తు బాగుండాలంటే విద్య చాలా అవసరం.విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో అందుబాటులో ఫీజులు పెట్టి నాణ్యమైన విద్యను కెబిఎన్ కాలేజీ యాజమాన్యం అందిస్తుందన్నారు. ఈ సంస్థ ఈ విధంగా అభివృద్ధి చెందటానికి ముఖ్య భూమిక ఉపాధ్యాయులదేనంటూ వారిని కొనియాడారు. రాష్ట్ర భవిష్యత్తు గురించి ఆలోచించాలని కోరారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సీఎం చంద్రబాబు యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనపై దృష్టి పెట్టారని తెలిపారు. సీఎంచంద్రబాబు నాయుడు ఒక వైపు సంక్షేమ పథకాలు అందిస్తూనే రాష్ట్రాభివృద్ధి చేస్తున్నారని, ఇక మే,జూన్ నెల నుంచి రైతు భరోసా, తల్లి వందనం, మహిళలకు ఉచిత బస్సు పథకాలు అమలు కాబోతున్నట్లు తెలిపారు. ప్రతి పక్షంలో వున్నప్పుడు ప్రజా సమస్యలపై పోరాడామని అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె.పి.వి.వి గ్రూప్ ఇన్స్టిట్యూట్స్ ఎ.వో డాక్టర్ వి.నారాయణ రావు, మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, సయ్యద్ రఫీ, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు సొలంకి రాజు, ఆర్యవైశ్య కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ డూండి రాకేష్, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్, టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా, టిడిపి విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి కొట్టేటి హనుమంతురావు, కొర్పొరేటర్లు ఉమ్మడి చంటి, అప్పాజీ, రాజేష్ లతో పాటు పశ్చిమ నియోజకవర్గ టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తప్పిదాలకు తావు లేని రీసర్వే నిర్వహించండి

**వివాద రహిత భూ సమస్యల పరిష్కారమే రీసర్వే.....**

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** భవిష్యత్తులో ఎటువంటి భూ వివాదాలకు తావు లేకుండా భూముల రీ సర్వే పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. జిల్లాలో నిర్వహిస్తున్న రీసర్వే ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించడంలో భాగంగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శనివారం గూడూరు మండలం కలపటం గ్రామంలో రీసెర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో రైతుల సమక్షంలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఎటువంటి భూ సమస్యలు ఉత్పన్నం కాకుండా రీసర్వే జాగ్రత్తగా చేపట్టాలన్నారు. ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని రీ సర్వే చేపడుతున్నామని, ప్రభుత్వం రూపొందించిన రీసర్వే ఎస్ఓపి మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు కింద జిల్లాలో ఎంపిక చేసిన 23 గ్రామాలలో ప్రతి గ్రామానికి నాలుగు టీంలు, కమ్యూనికేషన్ టీం రీసర్వేలో పాల్గొనడం జరుగుతుందన్నారు.రీ సర్వేలో గ్రౌండ్ టు థింగ్, గ్రౌండ్ వ్యాలిడేషన్, ప్రాపర్ గా నోటీసులు సర్వ్ చేయడం జరగాలన్నారు. రీ సర్వే పూర్తయిన గ్రామాలలో వస్తున్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, దీనిలో భాగంగా జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. రైతుల సమక్షంలో వారి ఆమోదంతో నే రీసర్వే చేసేందుకు రెవెన్యూ, సర్వే అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే ఎడి యన్. జోషిలా, రీ సర్వే డిటిలు, మండల సర్వేయర్లు, డిప్యూటీ సర్వేయర్లు, ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్లు, విఆర్ఓ, గ్రామ సర్వేయర్లు, పాల్గొన్నారు.

# సేవా తత్పరతకు మారు పేరు ఆజాద్, సౌజన్య దంపతులు






**ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు**

**అమరావతి మేజర్ న్యూస్ :** మంచి సేవాతత్పరులు జీడిమెట్ల సవిత్రో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ఎంటర్ ప్రైసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యజమాని పామర్తి చంద్ర శేఖర్ ఆజాద్, సౌజన్య దంపతుల 28 వ వివాహ వార్షికోత్సవ వేడుకలు హైదరాబాదు నగరంలోని నిజాంపేట్ శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయంలో శనివారం ఉదయం అతి వైభవంగా జరిగాయి. ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు, జానకీ లక్ష్మీ దంపతులు వారికి శాలువా కప్పి నూతన వస్త్రాలతో సత్కరించారు. వీరి అభిమానులు, మహిళలు పెద్దయెత్తున వారి వివాహ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. కేక్ కోసి వారిపై తనకున్న అనుబంధాన్ని, అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు మాట్లాడుతూ మంచి సేవా తత్పరులు జీడిమెట్ల సవిత్రో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ఎంటర్ ప్రైసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యజమాని పామర్తి చంద్ర శేఖర్, ఆజాద్ సౌజన్య దంపతులు హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేస్తున్న సేవలను కొనియాడారు. సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు వారు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడటం అభినందనీయమన్నారు. సేవా తత్పరతకు మారు పేరు ఆజాద్, సౌజన్య దంపతులని ఎస్.ఎస్ ఆర్. పేర్కొన్నారు. నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె గౌతమ్ కుమార్ శర్మ, రాజేశ్వర్ స్వామి వారికి ఆశీర్వచనం అందచేశారు.



**విద్యాదాత ముప్పాళ్ళ సుబ్బారావు**

## మృతి బాధాకరం

**గుడివాడ, మేజర్ న్యూస్:** తనకు అప్పులు విద్యావికాస్ విద్యాసంస్థల అధినేత ముప్పాళ్ళ సుబ్బారావు మృతి ఎంతో బాధాకరమని సిపిఐ రాష్ట్ర సహాయ కర్యదర్శి, మాజీ ఎమ్మెల్యే ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. బైపాస్ రోడ్డులోని విద్యావికాస్ ఇంగ్లీషు మీడియం పాఠశాల చైర్మన్ ముప్పాళ సుబ్బారావు భౌతిక గాయానికి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు నివాళ్ళు అర్పించారు. ఈ సంద్భంగా ఆయనకు కుటుంబ సభ్యులకు, పాఠశాల డైరెక్టర్ బొప్పన సాంబశివరావులను పరామర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముప్పాల సుబ్బారావు సిపిఐ సానుభూతి పరుడుగా ఉంటు అనేక కార్యాక్రమాలకు చేదోడుగా ఉండేవారన్నారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్ధి గెలుపుకోసం అయన అహర్నిశలు కృషి చేశారన్నారు. అయన ఈ ప్రాంతంలో ఎంతో మందికి విద్యాను అందించి ఉన్నత స్థితిలో ఉండేలా వారికి ప్రతేక శిక్షణ అందించేవారన్నారు. సుబ్బారావు మరణం వార్తను తెలుసుకున్ని పాఠశాల పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనడం చూస్తుంటే అయన విద్యకు ఏ విధంగా పెద్ద పీఠ వేశారో అర్ధమౌతుందన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గుడివాడ నియోజవర్గం సహాయ కార్యదర్శి చింతలూరి సత్యనారాయణ, సిపిఐ నాయకులు సి.సాంబశివరావు, ముసునూరి పూర్ణచంద్ర రావు, బందరుపల్లి శ్రీనివాసరావు, నందూరి పూర్ణచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

**స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై ఉద్యోగులు ప్రతిజ్ఞ**



**మచిలీపట్నం మేజర్ న్యూస్:** శనివారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ మీటింగ్ హాల్ లో పరిసరాల పరిశుభ్రత, తడి, పొడి చెత్త వేరు చేయటం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి ఉద్యోగులచే జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రతిజ్ఞ చేయించారు.నేను పరిసరాల పరిశుభ్రతకు ప్రతిరోజు కొంత సమయం కేటాయిస్తానని, నా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల నిర్వహణకు శ్రమదానం చేసి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ సాధించే నా సంకల్పానికి కట్టుబడి ఉంటానని,మన రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు నా వంతు కృషి చేస్తానని ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె చంద్రశేఖర్ రావు, ఆర్డీవో కే స్వాతి, కలెక్టరేట్ పరిపాలనాధికారి వీరాంజనేయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

**కృష్ణాజిల్లా వైద్యాధికారిణి ఎస్. శర్మిష్ట**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యమని కృష్ణాజిల్లా వైద్యాధికారిణి ఎస్.శర్మిష్ట అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం భవనం పైన పేరుకుపోయిన చెత్తా,చెదారాలను జిల్లా వైద్యాధికారిణి సిబ్బందితో కలిసి శనివారం తొలగించారు. పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతని,ఇంటి పరిసరాల పరిశుభ్రతతో కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో 104 నోడల్ అధికారిణి విజయ భారతి, 104 మచిలీపట్నం డివిజన్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ కాలారి శ్రీనివాస పెరుమాళ్ళు, వైద్యాధికారులు నిరీక్షణ, అరుణ్,కార్యాలయ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.



**మైనారిటీ హక్కుల పరిరక్షణ క్యాలెండర్‌ను ఆవిష్కరణ**

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ముస్లిం స్వాతంత్ర సమరయోధులు చిరస్మరణీయులని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి 2025 క్యాలెండరును ఎమ్మెల్యే ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది ముస్లిం స్వాతంత్ర సమర యోధులు దేశ స్వాతంత్ర్యం కోసం ప్రభావవంతమైన పాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో ఘంటసాల జామియా మస్జీద్ కమిటి అధ్యక్షులు షేక్ బాషా, జామియా మస్జీద్ ఇమామ్ అబ్దుల్ గఫ్ఫార్, వైస్ ప్రెసిడెంట్ మెహబూబ్ సుభాని, షేక్ నాగుల్ మీరా, షేక్ ఫిరోజ్, తరకటపాలెం మస్జీద్ ఇమామ్ షేక్ సత్తార్, షేక్ సిద్దిక్, షేక్ మస్తాన్, సయ్యద్ రెహ్మాన్ జానీ పాల్గొన్నారు.

**లక్ష్మణరావుకు ఓటు వేసి గెలిపించాలి..**



**గన్నవరం, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ :** పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్ధి కె ఎస్ లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ శనివారం గన్నవరం పట్టణంలో ప్రజాసంఘాల నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పట్టభద్రులను కలుసుకొని కరపత్రాలు ఇచ్చారు. అందరి సమస్యలపై ప్రశ్నించే గొంతుక అయిన లక్ష్మణరావుకు మద్దతు ఇవ్వాలన్నారు. ప్రభుత్వాన్ని సమస్యలపై నిలదీసే వ్యక్తులను గెలిపించుకోవాల్సిన బాధ్యత పట్టభద్రులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, ఉదయ భాస్కరరావు, సూరగాని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

**ముగిసిన అంగన్వాడీల పోషన్ భీ పడాయి భీ శిక్షణ**



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 13 నుండి 15 వరకు గుడ్లవల్లేరు మండలం, కౌతరం జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన పోషన్ భీ పడాయి భీ శిక్షణా కార్యక్రమం ముగిసింది. అంగన్వాడీ కార్యకర్తలకు నిర్వహించిన మూడు రోజుల శిక్షణా తరగతులలో భాగంగా ఆఖరిరోజు దివ్యాంగ పిల్లలు గురించి, ప్రత్యేక అవసరతల పిల్లల గురించి, పిల్లల సంరక్షణ గురించి, గృహ సందర్శనాల గురించి గుడివాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి(సిడిపిఓ) ఎ.విజయ ఫ్లోరెన్స్, సహాయ ప్రాజెక్టు అధికారిణి (ఎసిడిపిఓ) పద్మావతి లు శిక్షణ నిర్వహించారు. సూపర్వైజర్లు ఇ. వాణి, ఆరిఫా, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే ఆలపాటిని గెలిపించాలి**



**పెడన, మేజర్ న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి, స్వర్ణాంధ్ర నిర్మాణం జరగాలంటే ఎమ్మెల్సీ ఎన్నికలలో ఆలపాటికి భారీ మెజారిటీ తో మనందరం కృషిచేసి గెలిపించాలని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, నియోజకవర్గ ఎమ్మెల్సీ పరిశీలకులు గొట్టుముక్కల శివరామరాజు లు అన్నారు. ఈ మేరకుశనివారం పెడన పట్టణంలోని 13, 14 వార్డులలో ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మొదటి ప్రాధాన్యత ఓటుని వేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యక్కల శ్యామలయ్య, అనుముల పూర్ణచంద రావు, వాస సాంబశివరావు, మెట్ల సుబ్రమణ్యం, చిలుకోటి సుబ్బారావు, కొసనం భార్గవ్ సుబ్బారావు, పిచ్చుక నాగమల్లి,పలువురు పాల్గొన్నారు.







# శభాష్ పోలీస్..

## మీ సేవలకు మా సెల్యూట్

**సమస్యల పరిష్కారంలో ఆయనకు ఆయనే సాటి**

**విధి నిర్వహణలో ఎస్ఐ అర్జున్ అంకిత భావం, పట్టుదల అభినందనీయం**

**సమయపాలన, సమయస్ఫూర్తితో అందరి మన్ననలు ఎస్ఐ అర్జున్ సొంతం**







**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంగా ఉన్న పోలీస్ స్టేషన్లో పనిచేసే సబ్ ఇన్‌స్పెక్టర్ అర్జున్ సేవలకు ఎవరికైనా సెల్యూట్ చేయాలి అనిపిస్తుంది అని అనటంలో అతిశయోక్తి లేదు ఎందుకంటే విధి నిర్వహణలో సమయపాలన, సమయస్ఫూర్తి, క్రమశిక్షణ, బాధ్యత, నిబద్ధత, అంకిత భావం, పట్టుదల అన్ని కలబోసిన అధికారిగా ఎస్సై అర్జునుడు పేరు మండలంలో బాగా వినిపిస్తుంది. ప్రజాస్వామ్యంలో చట్టాలు ఎవరికి చుట్టాలు కాదని అందరూ ఒకటేనని అందరితో స్నేహభావంతో మెలుగుతూ అన్ని గ్రామాల గురించి తెలుసుకుంటూ పోలీస్ మైత్రి, ఫ్రెండ్లీ పోలీస్, పోలీసులంటే ప్రజల్లో భయం పోవాలని వారికి నమ్మకాన్ని కలిగించి వారి సమస్యలను పరిష్కరించటంలో ఆయనకు ఆయనే సాటి. మండల పోలీస్ స్టేషన్ పరిధిలో అటు తెలంగాణ బోర్డర్, ఇటు విజయవాడ హైదరాబాద్ వెళ్లే నేషనల్ హైవే ఉండడంతో ఈ ప్రాంతం ఎక్కువ క్రైమ్ రేట్ ఉంటుంది. బోర్డర్లో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసి అక్రమ రవాణాకు చెక్ పెట్టి నేషనల్ హైవే పై పెట్రోలింగ్ సహాయంతో ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి అక్కడ నివారణ చర్యలు చేపట్టి సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ఆ గ్రామాలలో పోలీస్ పికెట్ నిర్వహించి అక్కడ ఇప్పటివరకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చేసి తనకు రారు ఎవరూ పోటీ అనే విధంగా చర్యలు చేపట్టారు. అలాగే ఇటీవల కాలంలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో కూడా ఎటువంటి హింసత్మక ఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో ప్రత్యేక చర్యలు చేపట్టారు. అంతేగాక పెనుగంచిప్రోలు గ్రామంలో వేంచేసి ఉన్న ఇలవేల్పు కులదైవంగా భావించే శ్రీ తిరుపతమ్మ అమ్మవారి పెద్ద తిరునాళ్ల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడంలో ఆయన కృషి ఎంతో ఉందని భక్తులు నుండి వినబడుతోంది. ఆలయ అధికారులతో పాటు ఇతర శాఖల అధికారులను సమన్వయం పరుచుకుంటూ వారికి సలహాలు, సూచనలు చేస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరా పర్యవేక్షణలో కళ్యాణం ప్రతిష్టాత్మకంగా జరిగేందుకు ఆయన అవిశేషంగా శ్రమించి





అమ్మవారికి సేవలు చేసి అమ్మవారి పట్ల తన భక్తిని చాటుకున్నారు. జిల్లా స్థాయి అధికారుల ఆదేశాలను, పై స్థాయి అధికారుల సూచనల మేరకు ఎప్పటికప్పుడు క్రింది స్థాయి సిబ్బందిని అప్రమత్తం చేస్తూ మండలంలో జరిగే ఆసాంఘిక కార్యకలాపై ఇసుక అక్రమ రవాణా చేసే బకాసురులపై కూడా ఉక్కు పాదం మోపి శభాష్ పోలీస్ అని ఈ ప్రాంత ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. నేషనల్ హైవే పై ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నివారణ చర్యలు చేపట్టి ఇటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవడంలో పెనుగంచిప్రోలు ఎస్ఐ అర్జున్ ప్రత్యేకత ఉంది అని ప్రజలు భావిస్తున్నారు. ఈ మండలంలో సమస్యాత్మక గ్రామాలను గుర్తించి పై స్థాయి అధికారులకు సమాచారం చేరవేసి వారి సూచనలు మేరకు ఆ ప్రాంతంలో ఎటువంటి అరాచకాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టడంలో ఆయనకు పరిపాటిగా మారింది. అంతేకాక రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఉచిత ఇసుక రాష్ట్ర సరిహద్దులు దాటకుండా పగడ్బందీగా ఏర్పాట్లు చేసి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్నారు. అంతేకాక కుటుంబ కలహాలు భార్యాభర్తల మధ్య గొడవల తో స్టేషన్ కు వచ్చిన బాధితులు పట్ల స్నేహభావంతో మలుచుకుంటూ వారికి కౌన్సిలింగ్ ఇచ్చి సమస్యలను అక్కడకక్కడే పరిష్కరించడం జరుగుతుందని బాధితులు తెలుపుతున్నారు. ఈ విధంగా ఈ స్టేషన్లో పనిచేసే ఎస్సై అర్జునుడు బాధ్యతలు చేపట్టినాటి నుండి తన వృత్తి పట్ల బాధ్యతగా వ్యవహరించి అనేక సమస్యలు పరిష్కరించడం జరిగిందని ఇంకా అనేక రకాల సేవలతో అందరికీ మంచి చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి అధికారి పట్ల సంతోషాన్ని వ్యక్త పరుస్తూన్నారు.









18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999